12న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఈనెల 12న (శుక్రవారం) గుడిపాల మండలం బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు గుండె, శ్వాసకోశ సంక్రమణ సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైట్ ఫీల్డ్‌లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తారన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచండి : ఛైర్మన్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ లంకా దినకర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోనేలా అవగాహన పెంచాలని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందజేయాలని సంబంధిత అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ఛైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్, చిత్తూరు నగర మేయర్ అముదలతో కలిసి వైద్య ఆరోగ్యం, విద్యకు సంబందించిన పథకాలు, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్‌జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పట్టణానికి దాహార్తి తీర్చడానికి అడవిపల్లె రిజర్వాయర్ నుంచి తాగునీటి పైపులు నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలు అరులైన వారికి అందజేయడానికి సంబంధిత అధికారులకు దిశానిర్దేశాలు జారీ చేయడం జరిగిందని వివరించారు. సీజన్‌వ్యాధుల పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. దీనితో పాటు ఒ.హెచ్ఆర్ ట్యాంకుల మరమ్మతులకు యుద్ధ ప్రాతిపదిన పనులు చేపడుతున్నామని వివరించారు. అనంతరం ఛైర్మన్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పథకాలకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, పురోగతికి అవసరమైన కార్యాచరణపై సూచనలు చేయడం జరిగిందని, బహుళ ప్రయోజనాల పీఎం సూర్యఘర్ పథకం అమల్లోనూ మరింత చొరవ చూపాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పలు సంక్షేమ పథకాలపై సమీక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసులు, జిల్లా వైద్యశాఖ అధికారి సుధారాణి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీఈవో వరలక్ష్మి, సర్వశిక్ష అభియాన్ అధికారి డ్రామా పీడీ రవికుమార్, విద్యుత్ అధికారి ఇస్మాయిల్, వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, హౌసింగ్ పీడీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న ఛైర్మన్

ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు ఉన్నారు.

ఛైర్మన్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఏఈవో

పేరుకే పెద్దాసుపత్రి..

- వసతులు అంతంత మాత్రమే..!

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

పేరుకు 100 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన జిల్లా పెద్దాసుపత్రి.. కానీ వసతులు అంతంత మాత్రమే... వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్న రోగులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామంటూ 2017లో అపోలో సంస్థ బోధన ఆసుపత్రిగా ఎంఓయు కుదుర్చుకుంది. నాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వ, అపోలో యాజమాన్యం సంయుక్తంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తామంటూ ఒప్పందం కుదుర్చుకుంది. ఇలా ప్రభుత్వ ఆసుపత్రి కాస్త అపోలో బోధన కళాశాలగా మారిపోవడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కష్టాలు మొదలయ్యాయి.

అపోలోతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రోమోకేర్ సెంటర్, అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేసి నిపుణులైన వైద్యులతో రోగులకు మెరుగైన వైద్యం అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయడంలో అపోలో యాజమాన్యం అత్యంత నిర్లక్ష్యంగా వివరిస్తుందంటూ నగర వాసులతోపాటు రోగులు పదేపదే అపోలో యాజమాన్యం తీరుపై మండిపడుతూ అపోలో యాజమాన్య లీజును రద్దు చేయాలని కోరుతున్నారు.

వైద్యుల నిర్లక్ష్యం..

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అపోలో వైద్యులు రోగుల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తున్నాయి. అత్యవసర విభాగంతో పాటు ఓపి విభాగాలు చూసే వైద్యులు పీజీ డాక్టర్లే కావడంతో మెరుగైన వైద్యం అందడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని అత్యవసర విభాగంలో ప్రాథమిక వైద్యం కూడా అందించకుండా తిరుపతి, వేలూరుకు రెఫర్ చేస్తూ రెఫరల్ ఆసుపత్రిగా మారిపోయింది.

ఇటీవల చిత్తూరు నగరానికి చెందిన మాజీ టీటీడీ ఛైర్మన్ మాజీ ఎంపీ డీకే.ఆదికేశవ నాయుడు సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త డీకే బద్రి నారాయణ గుండెపోటుతో మృతి చెందారు. గుండెపోటు వచ్చిన వెంటనే సమీపంలోని చిత్తూరు ఆసుపత్రికి తీసుకురాగా కనీస ప్రాథమిక చికిత్సలు కూడా చేయకుండా తిరుపతి వేలూరుకు వెళ్ళమని సలహా ఇవ్వడంతోనే అంత దూరం వెళ్లేసరికి మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని వారు అంత్యక్రియలో పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

వసతుల అంతంత మాత్రమే..

500 పడకల చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం, అపోలో సంస్థ నిర్వహిస్తున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఎలుకలు, పాములకు జిల్లా ఆసుపత్రి ఆవాసంగా మారింది. పురిటి బిడ్డ అపహరణ సంఘటన సైతం చోటు చేసుకుంది. ప్రసూతి సర్జరీల కోసం వేలూరు, తిరుపతి ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. అత్యవసర విభాగంలో సైతం శిక్షణలో ఉన్న డాక్టర్లచే వైద్యం అందించడంతో అత్యవసర వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. మెరుగైన వైద్యసౌకర్యాలు అందిస్తామంటూ చిత్తూరు జిల్లా ఆసుపత్రిని బోధన ఆసుపత్రిగా మార్చిన అపోలో యాజమాన్యం రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులే వాపోతున్నారు. మరోవైపు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పోయే వాహనదారుల నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేయడం పట్ల కమిటీ సభ్యులే నిరసిస్తున్నారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చిత్తూరు పరిసర ప్రాంతాలతో పాటు జిల్లా వ్యాప్తంగా వస్తున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరుతున్నారు. ప్రభుత్వంతో అపోలో సంస్థ కుదుర్చుకున్న ఒప్పందం మేరకు అన్ని విభాగాలను ఏర్పాటు చేసి నిపుణులైన వైద్యులచే వైద్యం అందించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు జిల్లా ప్రజానీకం కోరుతోంది.

అత్యంత వైభవంగా గణిత అష్టావధానం

అరుణ శివప్రసాద్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- యాదమరి: గణిత అష్టావధాని హెచ్.అరుణ శివప్రసాద్ తన 50వ అష్టావధానంను బుధవారం కాశిరాల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ ఎపి.లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగం ఉపాధ్యాయులు కనకాచారి, ఎం.భారతి, రాకేష్ సహకారం అందించారు. ఎనిమిది మంది పృచ్ఛకులు వచ్చి గణితంలో ప్రశ్నలు మీద ప్రశ్నలు వేస్తుంటే అవధాని సెకన్లలలో జవాబు చెప్తుతూ ఉంటే అందరు అశ్చర్యపరచి ఆనందించినారు. ఈ కార్యక్రమంకు మండల విద్యాశాఖ అధికారులు టి.రుక్మిణీమ్మ, హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్, బంగారుపాళ్యం విద్యాశాఖ అధికారి ఎస్.రమేష్ బాబు, రిటైర్డ్ హెచ్ఎం సరల, యం.యూషఫ్, చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి, చిట్టెమ్మ, గణిత ఫోరం నాయకులు చంద్రమ్మ నాయుడు, జె.వి.వి ప్రతినిధులు విచ్చేసినారు. ఈకార్యక్రమం అనంతరం అవధాని అరుణ్‌ను ఉపాధ్యాయ బృందం ఘనంగా పూలమాలవేసి దుస్సాలువతో సత్కరించి సన్మానించిచారు. కార్యక్రమంలో వందమందికి పైగా ఉపాధ్యాయులు, మేధావులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో ప్రముఖులు

స్వామివారి సేవలో భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి, సిఎం రమేష్ కుటుంబం

ప్రజాశక్తి- ఐరాల: శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని బుధవారం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం. రమేష్ కుటుంబ సమేతంగా వేరువేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఛైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెడెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -కుప్పం: ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని ప్రతి ఒక్కరు పాటించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ఏరియా ఆసుపత్రిలో బెంగళూరు జీవస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ ఫుట్ చెకప్ వైద్య శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్సీ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో కుప్పంలో డయాబెటిస్ ఫుట్ చెకప్ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని శిబిరం ద్వారా ఐదు రకాల వైద్యసేవలను ఉచితంగా అందించినట్లు తెలిపారు. కాగా బుధవారం నిర్వహించిన ఉచిత డయాబెటిస్ ఫుట్ చెకప్ శిబిరంలో సుమారు వందమంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్, కౌన్సిలర్ జిమ్ దాము, డాక్టర్ వినయ, మంజునాథ్ ఆరాధ్య,భవాని, ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

22 నుంచి సమీక్షా సమావేశాలు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి)

మహిళా భద్రత, రక్షణ, సాధికారత కోసం జోక్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా మిషన్ మోడ్‌లో ఒక పథకం శక్తి మిషన్ ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు ఐసిడిఎస్, జిల్లా విద్యాశాఖ, వైద్యశాఖ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమయంలో స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ జిల్లాస్థాయి శక్తి మిషన్ టీమ్ మెంబర్లతో శక్తి మిషన్ అమలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ వెంకటేశ్వరి, డిఎంహెచ్వో సుధారాణి, డిఇఒ వరలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల హక్కులు, గౌరవాన్ని రక్షించే, నిలబెట్టి వారిలో విశ్వాసాన్ని నింపే పర్యావరణ వ్యవస్థను సృష్టించే జీవిత చక్ర నిరంతర విధానాన్ని అవలంభించాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే మహిళలు, బాలలపై నేరాలలో 100శాతం ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని, రాజీలకు అవకాశం లేదని ప్రతి పోలీస్ స్టేషన్‌లో మహిళా హెల్ప్ డెస్కులు పూర్తిస్థాయిలో పనిచేయాలన్నారు. పాక్సో, అత్యాచారం, గృహ హింస కేసులను వేగవంతం చేయాలని, ప్రతి మండలంలో నెలవారీ 'భరోసా సంవాద్' సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో, స్కిల్ డెవలప్మెంట్, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, మైనార్టీ, సాంఘిక సంక్షేమ, డిఆర్‌డిఏ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ బాల్య వివాహాలు అరికట్టాలని పోస్టర్లను విడుదల చేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్ కుమార్

ధనదాహంతోనే మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు..: పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డబ్బు దాహంతోనే మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తున్నారని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి కోటి సంతకాల సేకరణ వాహనానికి జెండా ఊపి జిల్లా కార్యాలయానికి బుధవారం పంపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి అందిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 15న రాష్ట్ర పార్టీ కార్యాలయం అందిస్తామని, 18న గవర్నర్‌ను కలిసి అందిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై దశలవారి పోరాటం చేపట్టనున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను అందించడానికి దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా గత ప్రభుత్వ పాలనలో జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశారని, కూటమి ప్రభుత్వం పేదలకు వైద్యంవిద్య దూరం చేసేందుకే ప్రైవేటుకు అప్పగిస్తుందని, దీన్ని వైసిపి ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అనీషారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ హలీం బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

పుంగనూరులో..

నగరిలో..

చిత్తూరు అర్బన్: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల పిలుపుమేరకు చిత్తూరు నియోజకవర్గం ఇన్చార్జి ఎస్సీ విజయానంద రెడ్డి నేతృత్వంలో లక్ష అరవై ఎనిమిది వేల సంతకాలను సేకరించారు. ఈ మేరకు బుధవారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన సంతకాలను స్థానిక వైసిపి కార్యాలయం నుంచి ర్యాలీగా తీసుకెళ్లి అధిష్టానానికి పంపారు. నియోజకవర్గ ఇన్చార్జి ఎంసీ విజయానందరెడ్డి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, జ్ఞానజగదీష్, విజయసింహారెడ్డి, గాయత్రీ దేవి పాల్గొన్నారు.

విజయపురం (నగరి): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ గత కొన్ని నెలలుగా నగరి నియోజవర్గంలోని ఐదు మండలాలలో విజయవంతంగా సాగిందని, గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. ఆమె మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకిస్తూ అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకం పెట్టారని, పత్రాలను భారీ బైక్ ర్యాలీతో తిరుపతిలో వైసిపి మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డికి అందజేయడానికి బయలువెళ్ళారు.

పలమనేరు: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతాకల సేకరణ కార్యక్రమంలో భాగంగా పలమనేరు నియోజకవర్గంలో సేకరించిన 72వేల సంతకాల పత్రాలను స్థానిక పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా జెడిపి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ జెండా ఊపి పంపడం జరిగింది. నియోజకవర్గ పరిశీలకలు వెంకటేరెడ్డి యాదవ్, ఎంపీపీ యువరాజ్, నాయకులు పాల్గొన్నారు.

వారానికి 70 కేసులను సర్వే చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఎన్సిడి 4.0 సర్వే, ఇమినైజేషన్, ఇతర ప్రోగ్రామ్స్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఉషశ్రీ, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ఇతర ప్రోగ్రామ్స్ తక్కువగా చేసిన పిహెచ్సిలు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్సిడి సర్వే ప్రతి పీహెచ్సీలో 18ప్లస్ జనాభాలో క్వాలిటీగా బలోపేతం చేయాలన్నారు. అలాగే రూరల్‌లో క్షేత్రస్థాయిలో పనిచేయు ఏఎన్ఎంలకు మరొకసారి ఎన్సీడీపై శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతిరోజు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు 10 కేసులు చొప్పున వారంకు 70 కేసులు సర్వే చేయాలని నిర్ణయించారని, కాని చిత్తూరు జిల్లా చాలా తక్కువ సర్వే 28శాతం మాత్రమే నమోదు అవుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ సర్వే కార్యక్రమాన్ని క్వాలిటీగా నిర్వహించాలని తద్వారా ఎలాంటి కేన్సర్ కేసులు సమాజంలో లేకుండా ప్రతి ఒక్కరూ త్వరితగతిన చికిత్స తీసుకున్నచో మరణాలు సంభవించవని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు ఈ సర్వేని క్వాలిటీగా నిర్వహించాలన్నారు. ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ గిరి, శ్రీవాణి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

మత్తు జోలికి వెళ్లొద్దు: ఎమ్మెల్యే

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మానవత్వాన్ని, మానవ సంబంధాలను దెబ్బతీసే మత్తు పదార్థాల జోలికి యువత వెళ్లవద్దని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. అపోలో నాలెడ్జి సిటీలో బుధవారం సాయంత్రం జరిగిన 'మాదకద్రవ్యాల దుర్వినియోగం నిశ్శబ్ద సంక్షోభం' అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత్ ఐటీ రంగంలో అగ్రగామిగా వెలుగొందుతోందని అన్నారు. దేశయువత చాలాదేశాల్లో ఐటీ రంగాన్ని ఏలుతున్నారని, వీటిని సహించలేని కొందరు భారత యువతను దెబ్బతీసే ఉద్దేశంతో డ్రగ్స్‌ను యువతకు చేర్చేలా కుట్రలు చేస్తున్నారన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మీ భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చేలా దేశం గర్వించేలా ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం, దుష్పరిణామాల, యువతపై ప్రభావం, చట్టాలు, పడే శిక్షలపై సర్కిల్ ఇన్స్పెక్టర్లు మహేశ్వర్, నిత్యబాబు, నెట్టి కంతయ్య వివరించారు. మేయర్ ఎస్.అముద, ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె.అగస్టిన్, యూనిట్ హెడ్ బాలరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: యువతకు మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ పోలీసులు జిల్లా అంతటా విస్తృతంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. చిత్తూరు పట్టణంలోని గిరింపేట మునిసిపల్ హైస్కూల్‌లో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా, మహిళలపై జరిగే నేరాల గురించి అవగాహన కార్యక్రమం చిత్తూరు క్రైమ్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు బుధవారం మహిళా స్టేషన్ ఎస్ఐ చిన్నరెడెప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, మత్తు పదార్థాలు డ్రగ్స్ వాడకంతో ఏర్పడే ప్రమాదాలు, రోడ్ సేఫ్టీ గురించి విద్యార్థులకు వివరించారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఇటీవల మోసగాళ్లు సైబర్ పోలీసులుగా నటిస్తూ, వీడియో కాల్స్ లేదా ఫోన్ ద్వారా ప్రజలను బెదిరించి మీపై కేసు నమోదైంది అంటూ డబ్బు వసూలు చేస్తున్నారని ఇటువంటి కాల్స్‌కు భయపడకుండా వెంటనే 1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏ లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు లేదా బ్యాంక్ సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. నిజమైన పోలీసులు డిజిటల్‌గా ఎవరినీ అరెస్ట్ చేయరని, ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహనతోనే భద్రత సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

భారత రాజ్యాంగం చాలా గొప్పది

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పిస్తుందని వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ కార్యదర్శి మనోహరన్ తెలిపారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చిత్తూరు మండలంలో రాజ్యాంగం విలువలను ఆవశ్యకతను తెలుపుతూ మనుధర్మ శాస్త్రాన్ని దగ్ధం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సానిటరీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అరవింద్ మాట్లాడుతూ కొన్ని దుష్టశక్తులు దశాబ్దాలుగా ఇలాంటి గొప్ప రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి అగ్రకులాలకు చెందిన మనువాదులు అంటరానితనం పాటిస్తూ సూద్ర కులంలోని మహిళలను, దళిత, ఆదివాసీలను, అత్యంత వెనుకబడిన కులాలను బానిసలుగా తయారుచేసి పశువుల కంటే హీనంగా చూసిన మనుస్మృతిని మరల పైకి తీసుకురావాలని కుట్రలు చేస్తున్నట్లు తెలిపారు.

స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగం

స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - బంగారు పాళెం: విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు నిర్మల పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బోడబండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాత మిద్దె నత్తం వెంకటేష్, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను యుటిఎఫ్ సభ్యులు మొగిలయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయులు నిర్మల మాట్లాడుతూ పాఠశాలలో 29 మంది పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని వారికి యుటిఎఫ్ సభ్యులు మొగిలయ్య ఆధ్వర్యంలో దాత మిద్దె నత్తం వెంకటేష్ స్టడీ మెటీరియల్ అందించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ లోని ప్రశ్నాపత్రాలు పరిశీలించి వాటిని నేర్చుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటప్ప, ఉపాధ్యాయులు గుణశేఖర్, అబ్దుల్ బాషా, చంద్రశేఖర్ రెడ్డి, బాలాజీ, శాంతమ్మ, హైమావతి, సౌందర్య, గ్రామస్తులు, బాబు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ద్రావిడ వర్సిటీ సిబ్బంది

ప్రజాశక్తి - గుడిపల్లి: ద్రావిడ విద్యాలయంలో కందుకూరి వీరేశలింగం ఆడిటోరియంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఎకడ మిక్ అఫైర్స్ ఆచార్య కె శ్యామల మాట్లాడుతూ మానవ హక్కుల దినోత్సవం గొప్పతనం గురించి వివరించారు. మానవ హక్కుల దినోత్సవం ప్రజల హక్కులు, సమానత్వం గురించి అవగాహన కల్పిస్తుందని లాయర్ బిఆర్ అమరనాథ్ పేర్కొన్నారు. జీవించే హక్కు, స్వేచ్ఛ, విద్య, ఆహారం వంటి ప్రాథమిక మానవ హక్కులు ప్రతి ఒక్కరికి ఉన్నాయని మహిళా పోలీస్ కె ప్రవళిక పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాంప్లెక్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య జయలలిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విసరసర్త, డాక్టర్ హర్షవర్ధన్ డాక్టర్ వెంకటస్వామి డాక్టర్ హరికృష్ణ డాక్టర్ జె మరియాదాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

ప్రజాశక్తి - నగరి: నగరి పట్టణ పరిసరాలలో నిరాశ్రయులైన వారికి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చిత్తూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్, హ్యూమన్ డిఫెండర్స్ సత్యవాడ ఎంపి నాగరాజన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నగరి మున్సిపాల్టీ పరిధిలో రోడ్లపై తిరుగుతున్న వారికి భోజనం ప్యాకెట్లను, వాటర్ బాటిళ్లను అందించి వారి క్షుద్బాధను తీర్చారు. వారి సేవా గుణాన్ని పలువురు అభినందించారు. దాతల సాయం మరువలేనిది తెలిపారు.

క్రమశిక్షణతోనే భవిష్యత్తు: జడ్జి

ప్రజాశక్తి - పుంగనూరు: విద్యార్థులు క్రమ శిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదుగు తారని జూనియర్ సివిల్ జడ్జి కృష్ణంరాజీ అన్నారు. బసవ రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ లో న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హక్కులను వివరించారు. ఎపి హరి మాట్లాడుతూ బాల్యవివాహాలపై మాదక ద్రవ్యాల, బైక్ రైడింగ్ జరిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. రోటరీ అధ్యక్షులు నాన బాల గణేష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశలో ఉత్తమ శిక్షణతో దశ ఉన్నత విద్యార్థిని విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకొని చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదిగి బంగారు భవిష్యత్తుకు బాట వేసుకుంటారన్నారు. పిల్లలు క్రమశిక్షణతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బసవరాజ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయానంద రావు, ఎస్ఐహరి, రోటరీ సభ్యులు అసిస్టెంట్ గవర్నర్ భాస్కర్ శెట్టి, అనిల్ కుమార్, డాక్టర్ శరత్ కుమార్, మునిరాజా, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని లింగాపురం పంచాయతీ సచివాలయంలో తిరుపతి రమాదేవి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ రఘునాథన్, సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 120 మంది వివిధ రకాల అనారోగ్యాలకు సంబంధించిన వారు హాజరు కాగా అందులో న్యూరాలజీ సమస్య ఉన్న వారిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా వాళ్లకు ఉచితంగా వైద్యం అందించి తిరిగి స్వగ్రామాలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరాములు, బట్టందొడ్డి క్లస్టర్ ఇన్‌చార్జ్ సుధాకర్ రెడ్డి, లింగాపురం సర్పంచ్ రుద్ర మాధ్యానాయుడు, పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకరప్ప, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చలపతి పాల్గొన్నారు.

పెద్దపంజాణి ఎస్‌ఐగా మారప్ప

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ మారప్ప

ప్రజాశక్తి - పెద్దపంజాణి: మండల నూతన ఎస్‌ఐగా మారప్ప బుధవారం విధుల్లో చేరారు. ఇదివరకు ఎస్‌ఐగా పనిచేస్తున్న ధనుంజయ రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో పెద్దపంజాణి ఇన్‌ఛార్జి ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. ఈ నేపథ్యం లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు ట్రైనింగ్ ఎస్‌ఐగా పనిచేస్తున్న మారప్పను పెద్దపంజాణి ఎస్‌ఐగా నియమించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు.

ఎస్‌టియు జిల్లా కమిటీలో మండల నాయకులకు చోటు..

ప్రజాశక్తి-కార్వేటినగరం: చిత్తూరు జిల్లా విద్యా సంస్థలో 79వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా నాయకులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కార్వేటినగరం మండలానికి పెద్ద ఎత్తున జిల్లాస్థాయి పదవులు దక్కినట్లు మండల ప్రధాన కార్యదర్శి నాయకులు అరిగొండ హేమచంద్ర రెడ్డి, తక్సీరు యువరాజు సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆకుల చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులుగా కె నాగేంద్ర రాజు, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా ఎస్ సర్వర్, జిల్లా సిపిఎస్ కన్వీనర్ గా కె అమరనాథ్, జిల్లా పబ్లిసిటీ కన్వీనర్ గా పి వెంకటేశులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్‌ఆర్ సుబ్రహ్మణ్యం, బి పురుషోత్తం, మహిళా విభాగంలో జిల్లా కౌన్సిలర్‌గా రీటా పద్మావతి ఎన్నికైనట్లు తెలిపారు. వీరి ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎస్‌టియు చిత్తూరు జిల్లా శాఖలో కార్వేటి నగరం మండల ఉపాధ్యాయులకు కీలకమైన పదవులు రావడంపై అభినందనలు తెలిపారు.

ప్రమాద ప్రయాణం!

- స్థాయికి మించి విద్యార్థుల తరలింపు
- ఇదీ ప్రైవేట్ స్కూలు యాజమాన్యం తీరు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: స్థాయికి మించి విద్యార్థులను తరలిస్తూ ప్రమాదకర స్థితిలో విద్యార్థులను తీసుకెళుతున్నారు. ఇటీవల రవాణా శాఖాధికారులు స్కూలు వాహనాలు కండీషన్లను తనిఖీ చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసు కుంటున్నామని చెబుతున్నా అక్కడక్కడా నిబంధనలు తిలోదకాలిచ్చి ప్రైవేటు స్కూలు వాహనాలు విద్యార్థులను తరలిస్తున్నాయి. దీనిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మండలంలో దేవళంపేట నుంచి ఓ ప్రైవేటు స్కూలు యాజమాన్యం తమ గ్రామాలకు స్థాయికి మించి బుధవారం విద్యార్థులను తీసుకెళుతున్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో, ఒకసారి పాఠశాలల యాజమాన్యం ఊహించు కోవాలని స్థానికులు పేర్కొం టున్నారు. పరిమితంగా ఆటోలలో విద్యార్థులను ఎక్కించి, సురక్షితంగా వారి ఇంటికి చేర్చే బాధ్యత వారిదేనని పేర్కొంటున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- గుడిపల్లి: గుడుపల్లి మండల టిడిపి కార్యాలయంలో అర్హులైన 11 మందికి 6,85,665 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆ పార్టీ మండల అధ్యక్షులు సుబ్రమణి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు, మాజీ మండల అధ్యక్షులు హేమాంబర్ గౌడ్ కుప్పం నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎల్లప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జి బాలాజీ, మాజీ జెడ్‌పిటిసి ఎస్‌ఆర్ చంద్ర, కుప్పం నియోజకవర్గ ఐటీడీ అధ్యక్షులు రామూర్తి, మండల ప్రధాన కార్యదర్శి సురేష్, మండల యువత అధ్యక్షులు బాలు, మండల ఐటీడీ అధ్యక్షులు రాజేంద్ర , యూనిట్ ఇన్‌చార్జిలు, పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్‌లు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ సైకిల్‌పై అవగాహన

ఎలక్ట్రికల్ సైకిళ్లపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఎలక్ట్రిక్ సైకిళ్ల వినియోగంపై ప్రజలకు టిడిపి నాయకులు అవ గాహన కల్పించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పదవ క్లస్టర్‌కు చెందిన రెండవ సచివాలయంలో ఎలక్ట్రిక్ సైకిళ్లపై గంగమ్మ గుడి మాజీ చైర్మన్ ఆర్‌ఆర్ రవి, టిడిపి నేత మంజునాథ్, కౌన్సిలర్ సురేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. రూ. ఐదువేలు చెల్లించి ఎలక్ట్రిక్ సైకిల్‌ను తీసుకుంటే సులభతరంగా నెలవారీ ఇఎంఐ కట్టు కోవచ్చున్నారు. ఎలక్ట్రిక్ సైకిల్ కాస్ట్, బ్యాంకు రుణాలపై క్షుణ్ణంగా వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ సైకిళ్లను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోక్లస్టర్ శ్యాంసుందర్, గంగమ్మ గుడి డైరెక్టర్ శారదమ్మ, మెప్మా సచివాల సిబ్బంది మహిళ గ్రూపులు పాల్గొన్నారు.

ఉదయ్‌కు పిహెచ్‌డి

ప్రజాశక్తి-శాంతిపురం: ఆళ్వార్ నగరంలోని సన్‌రైస్ యూనివర్సిటీ నుండి గణితశాస్త్ర విభాగంలో వెంకటచలపతి ఉదయ్ డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా పొందారని ఆయన తెలిపారు. అధునాతన గణిత అవగాహన, అంతకు మించి ఇంపల్సివ్ డిఫరెన్షియల్ సమీకరణాల డైనమిక్స్‌ను అన్వేషించడం' అనే పరిశోధన ప్రబంధాన్ని డాక్టరు గౌతమ్ కుమార్ రాజ్‌పుట్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తిచేశామన్నారు. గణితశాస్త్రంలో కొత్త ఆవిష్కరణలకు దారి తీసే ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ పరిశోధన కమిటీ అత్యంత ప్రశంసించింది. ఈ శాస్త్రీయ విజయంపై కుటుంబ సభ్యులు, ఆచార్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసి ఉదయ్‌ను అభినందించారు. ఉదయ్ భవిష్యత్తులోనూ గణితశాస్త్ర పరిశోధనలో విశేష సేవలు అందించాలని వెంకటాచలపతి ఆశాభావం వ్యక్తం చేశారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యోగి నారాయణ ట్రస్ట్ ప్రెసిడెంటు

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కుప్పం: శ్రీ సద్గురు యోగి నారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ట్రస్ట్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రటరీ మంజునాథ్ బుధవారం ఆవిష్కరించారు. కుప్పం గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బలిజ నేతల సమక్షంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. 2026లో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ట్రస్ట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బలిజ కులస్తులు గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, త్రివేణి, సోము, నాను, జగన్ , ఉమాపతి , కిరణ్ , శ్రీనివాసులు, బలరాం , కంగుంది మంజు , కంగుంది నాగ , భరత్, మురళి, సుబ్బయ్య, నాగేంద్ర, మహేష్ పాల్గొన్నారు.

పలమనేరు కోర్టు ఏజీపీగా జగదీష్ కుమార్



ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు, బార్ అసోసియేషన్ సభ్యులు కట్టా జగదీష్ కుమార్ ను పలమనేరు సీనియర్ అండ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన మాజీ మంత్రి, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు టీడీపీ నాయకులు, న్యాయవాదులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి నాయకుల ముందుచూపు

- డ్రైనేజీల పరిశ్రుభత్రకు పెద్దపీట
- గ్రామ పరిశుభ్రతపై అధికారుల ప్రశంసలు

డ్రెయినేజీలు శుభ్రం చేయిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: తీర్థం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మెయిన్ రోడ్డుతో పాటు గ్రామ వీధుల్లో డ్రైనేజిలు చెత్తతో నిండి, మురుగు నీరు ఇళ్లలోకి పొంగిపొర్లుతున్న పరిస్థితి నెలకొంది. గ్రామ ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన స్థానిక టిడిపి నాయకులు వెంటనే స్పందించి శుభ్రతను చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, టిడిపి నాయకుల సమన్వయంతో అదనం గా కూలీలను నియ మించుకుని డ్రైనేజీలను శుభ్రం చేశారు. మొత్తం గ్రామంలో పరిశుభ్రత పునరుద్ధరిం చేందుకు ప్రత్యేక చర్యలు తీసు కోవడంతో స్థానికు లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచి వాలయ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని శ్రమదానం చేశారు. డ్రైనేజీల సమస్యలపై వేగంగా స్పందించిన టిడిపి నాయకుల చర్యలను ప్రజలు, అధికారులు అభినం దించారు.

స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): మండల కేంద్రం గంగవరం ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవనం స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని మండలంలోని దళిత నాయకులు తహశీల్దారు కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం దళిత నాయకుల విజ్ఞప్తి మేరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సుమారు పది సెంట్లు స్థలాన్ని కేటాయించి అందులో పక్కా భవనం కోసం నిధులు మంజూరు చేశారన్నారు. అప్పటి నుంచి అంబేద్కర్ జయంతి, వర్ధంతిలు నిర్వహించుకునే వారమని తెలిపారు. ఖాళీగా ఉన్న స్థలంపై కన్నేసిన శ్రీలంక కాలనీ వాసులు గుడి పేరుతో అంబేద్కర్ భవన స్థలాన్ని ఆక్రమించారని పేర్కొన్నారు. స్థల ఆక్రమణపై పలుమార్లు వారిని అడిగినా వినిపించు కోలేదని కాదని ప్రశ్నిస్తే దౌర్జన్యానికి పాల్ప డుతున్నారని ఆరోపించారు. శరణార్థులకు ఎస్‌సి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వాలు, కలెక్టర్లు సైతం జీవో లేదని తేల్చి చెప్పినా గత ప్రభుత్వంలో చట్టాలను ఉల్లం ఘిస్తూ దొడ్డిదారుల్లో శరణా ర్థులకు ఏ ప్రాతిపదికపై ఎస్‌సి ధ్రువీకరణ పత్రం ఇచ్చారని నిలదీశారు. ధ్రువీక రణ మంజూరు చేసిన అధికారి ఏ మండలంలో విధులు నిర్వహి స్తున్నా, ఉద్యోగ విరమణ చేసినా అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని డిమాండు చేశారు. నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన స్థలాన్ని కాపా డాల్సిన బాధ్యత అధికారులుదేనని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. మదనపల్లి రోడ్డులో ప్రభుత్వ డ్రైనేజీలను సైతం పంచాయతీ అనుమతులు లేకుండా ఆక్రమించుకొని వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి అంబేద్కర్ భవన స్థలాన్ని ఆక్రమణ దారుల నుండి కాపాడాలని కోరారు. అనంతరం తహశీల్దా రుకు, ఆర్డీవోకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో వంద మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

సీఎం, మంత్రికి
ఎఎంసి ఛైర్మన్ రాజన్న వినతి



ముఖ్యమంత్రిని కలిసిన రాజన్న

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు వ్యవసా య మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహక రించాలని స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సూచన మేరకు ఏఎంసి ఛైర్మన్ రాజన్న ముఖ్యమంత్రి చంద్రబాబును, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నా యుడును కలసి విన్నవించారు. పలమ నేరులో ప్రస్తుతం ఉన్న వ్యవ సాయ మార్కెట్ యార్డ్‌ను ఇంట గ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి చేసేందుకు నిధులను మంజూరు చేసి సహకరించాలని విజయవాడలో వారిని కోరారు. ఇక్కడి మార్కెట్‌లో వాహనాల రాకపోకలకు ఇబ్బంది వున్న కారణంగా స్థానిక రైతులు అధిక శాతం తమ వ్యవసాయ ఉత్పత్తులను కర్ణాటక మార్కెట్‌కు తరలిస్తున్నారని వివరించారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ ఏర్పాటుతో చెన్నై - బెంగుళూరు నగరాలకు రైతులు తమ పంటలను ఎగుమతి చేసుకొనే వెసులుబాటు ఉంటుం దని, దీంతో స్థానిక రైతులకు గిట్టు బాటు ధర పొందేందుకు అవ కాశం ఉంటుం దన్నారు. మరో వైపు కుప్పం - క్రిష్ణగిరి రహదారి విస్తరణ త్వరలో ఏర్పాటు కానుం డడంతో పాటు రామ కుప్పం మండలంలో రానున్న కార్గో విమాన సేవలతో ఇక్కడి వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు తరలించు కోవ డానికి వీలుం టుందని తెలిపారు. పలమనేరు మార్కెట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విన్నవిం చారు. దీనిపై ముఖ్యమంత్రితో పాటు మంత్రి సాను కూలంగా స్పందించినట్లు రాజన్న పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం ప్రభుత్వ వైసీ జేమ్స్ ఎన్ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభిం చారు. చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆనందా నికి క్రీడలు ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్సీ పేర్కొ న్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందు కు సాగాలని సూచించారు. ఈ సందర్భం గా విద్యార్థులతో కలిసి కాసేపు ఎమ్మెల్సీ సరదాగా గేమ్స్ ఆడుతూ తన విద్యార్థి దశ స్మృతులను నెమర వేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఉడా చైర్మన్ డాక్టరు సురేష్ బాబు, రిస్క్ చైర్మన్ ప్రతాప్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టరు సుధీర్, కౌన్సిలర్ జిమ్ దాము, ప్రిన్సిపల్ రామకృష్ణారావు, ఆధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హౌసింగ్ లేఔట్‌లపై సమీక్ష

హౌసింగ్ లేఔట్‌లపై సమీక్షిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-పలమనేరు : పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని కురప్పల్లి హౌసింగ్ లేఔట్‌లపై కమిషనర్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈఅండ్ ఇన్‌ఛార్జి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డితో కలిసి హౌసింగ్ లబ్ధిదారులు, వార్డు అమెనిటీ సెక్రటరీలు, మెప్మా సిబ్బందితో కలిసి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిని తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రతిసెక్రెటరీ ప్రతి లబ్ధి దారుడితో మాట్లాడి ఆ ఇంటికి మేస్త్రీలను కేటాయిస్తూ మరింత వేగంగా గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించినారు. లబ్ధి దారులకు అవసరమైన ఇసుక, సిమెంట్ ఇతర గృహ సామగ్రి సకాలంలో వారికి అందేలా చేసి సాధ్యమైనంత వేగంగా గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. మెప్మా సిబ్బందిని ఉద్దేశించి గృహ లబ్ధిదారులకు రుణాలు అవసరమైతే వారికి సులభంగా డ్వాక్రా రుణాలు అందించాలని కోరారు. అందరూ అమెనిటీ సెక్రటరీలు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు బిల్లులను ఆన్‌లైన్ లో నమోదు చేసి గృహ లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపు అయ్యేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. స్టేజి కన్వర్షన్లు ఆ ఇంటి నిర్మాణ దశ పూర్తి అయిన తరువాతే ఆన్‌లైనులో నమోదు చేయా లని ఆదేశించారు. డిఆర్‌డిఏ సౌజన్యం తో అందించిన 6-సైకిల్ ట్రయిల్ రన్‌ను కమిషనర్ ఆధ్వర్యంలో పుర పాలక సంఘ కార్యాలయంలో అంద రూ ఉద్యోగులకు వివరించారు. ప్రస్తుత పరిస్థి తులలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతిఒక్కరూ 6-సైకిల్ ను ప్రోత్సహించాలని తద్వారా కాలుష్యాన్ని నివారిస్తూ తక్కువ ఖర్చుతో ఇంధన పొదుపు చేస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని కమిషనర్ వారిక సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం , హౌసింగ్ ఏఈ అండ్ ఇన్‌చార్జి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామి రెడ్డి , మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణారెడ్డి , మునిసిపల్ మేనేజర్ ఎస్‌ఎం ఖాదర్ మొహిద్దీన్ డి సురేష్ బాబు, డివైఇఇ మెప్మా సిఓసిఎంఎం బాబా, వార్డు అమెనిటీ సెక్రటరీలు, పురపాలక సంఘ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు మందులు వేయాలి

ప్రజాశక్తి -పెద్దపంజాణి: పశువులకు లేగ దూడలు ఎదుగుదలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని పశుసంవర్ధక శాఖ పలమనేరు ఏడి సుజాత పాడి రైతులకు సూచించారు. బుధవారంమండలంలోని బసవరాజు కండ్రికలో ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 140 పశువులు, దూడలకు నులిపురుగుల నివారణకు డీ వార్మింగ్ మందులు వేశారు. 30పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు అందించారు. 30 దూడలకు సాధారణ చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పశు సంవర్ధక శాఖ ఏడీ సుజాత, రాయలపేట, శంకర్రాయలపేట, కీలపట్ల పశుసంవర్ధక శాఖ అధికారులు వినితకుమారి, సరిత, కల్పన, సిబ్బంది రెడ్డి కుమార్, నాయకులు క్లస్టర్ ఇంచార్జి మురహరిరెడ్డి, రామచంద్ర, శంకర పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు కోసమే సంతకాల సేకరణ: వైసిపి

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: వైద్య విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కోటి సంతకాల సేకరణ చేపట్టామని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం జీడి నెల్లూరు మండల కేంద్రంలో సంతకాల సేకరణను ఇన్‌చార్జ్ కృపాలక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ అంబేద్కర్, వైయస్సార్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కృపా లక్ష్మి మాట్లాడుతూ పేద వైద్య విద్యార్థు ల బంగారు భవిష్యత్తును గుర్తించి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణను ఆపడానికే తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంత కాలు చేసి తమ అధినేత జగన్‌కు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపా లక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు పృథ్వీరాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దయాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ,మాజీ రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రైం న్యూస్

లారీ, ఆర్‌టిసి బస్సు ఢీ

16 మందికి గాయాలు

ప్రజాశక్తి -వి కోట : పలమనేరు-కుప్పం జాతీయ రహదారిలోని వికోట మండలం జీడీగుట్ట సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పదహారు మంది ప్రయాణికులు గాయపడ్డ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. విజయవాడ నుంచి కుప్పం వస్తున్న ఆర్టీసీ లగ్జరీ బస్సు జీడీగుట్ట వద్ద ఆగి ఉన్న లారీని వెనకవైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో 16 మంది ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కుప్పం పిఈఎస్, ఏరియా ఆసుపత్రికి తరలించారు. నెల్లూరుకు చెందిన సాత్విక శ్రీజ, బద్వేలుకు చెందిన పార్థసారథి, నగరి నుంచి వస్తున్న జ్యోతి సురేష్ రాజేంద్ర, తిరుపతికి చెందిన రేఖ సుమంత్‌లు గాయపడ్డారు. హోసూరుకు చెందిన రాధా, రాధాకృష్ణ, క్రిష్ణగిరికి చెందిన జయమ్మ, రెండో డ్రైవర్ కళ్యాణ్ (విజయవాడ) వీరిలో జయమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. క్షతగాత్రులు కుప్పం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రులను జనసేన నేత నరేష్ పరామర్శించారు.

తిరుపతికి తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు

ఎర్రచందనం పట్టివేత

- స్మగ్లర్లపై కఠిన చర్యలు- తిరుపతికి తరలింపు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి, పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలో ఇటీ వల పట్టుబడ్డ ఎర్రచందనం దుంగ లను బుధవారం అధికారులు భారీ బందోబస్తుతో తిరుపతి గోడౌన్‌కు తరలించారు. బైరెడ్డిపల్లి మండల పరిధిలో పొలాల్లోని ఓ ఇంట్లో పెద్ద మొత్తంలో ఎర్రచందనం దుంగలు దొరికిన ఘటనతో పాటు, నెల్లిపట్ల అడవిలో స్మగ్లర్లు వదిలేసి పారిపోయిన రెండు దుంపలను కలిపి మొత్తం 146 ఎర్రచందనం దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ ఆర్ఓ నారాయణ మాట్లాడుతూ ఈ దుంగల విలువ రూ.8 లక్షల నుంచి రూ.11 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. పట్టుబడ్డ మొత్తం దుంగలను కౌంటింగ్ పూర్తి చేసి, అన్ని చట్టపరమైన ప్రక్రియలతో తిరుపతి ఫారెస్ట్ గోడౌన్‌కు తరలించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ నారాయణ, ఎస్పిటి వేణుగోపాల్, తోటకనుమ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుసుమ, నెల్లిపట్ల బీట్ ఆఫీసర్ భారతి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

రాజేష్ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి -యాదమరి: మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాదమరి మండలంలోని పాచి గుంట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు పాచిగుంట గ్రామానికి చెందిన రాము కుమారుడు రాజేష్ (27) మద్యానికి బానిసై ఇంట్లో మద్యం తాగడానికి కుటుంబ సభ్యులు డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడిని వెంటనే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యంలో మృతి చెందాడు. యాదమరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ

ఒకరు మృతి

ప్రజాశక్తి -శాంతిపురం: మండల పరిధిలోని మఠం గ్రామం వద్ద బుధవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాడు. స్థానికులు, రాళ్ళబూదు గూరు పోలీసుల కథనం మేరకు..వి కోట మండలం, దాసార్లపల్లి గ్రామానికి చెందిన చంద్రకాంత్ ఆచారి (రాజు)(30) తన పల్సర్ ద్విచక్ర వాహనంపై సొంత పనుల నిమిత్తం రాళ్ళబూదుగూరుకు వస్తుండగా మార్గమధ్యంలో మఠం గ్రామం వద్ద కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై వికోట వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో చంద్రకాంత్ ఆచారి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -యాదమరి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. యాదమరి మండ లంలోని నారాయ ణపురం గ్రామం సమీపం లో ఈ నెల 9వ తేదీ రాత్రి రిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిపై యాదమ రి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. ఫిర్యాదు దారు జి యగలక్ష్మి కథనం మేరకు..పరదరామి గ్రామ సమీపంలో నమోదు చేయని సోనాలికా ట్రాక్టర్‌లో కలప దుంపలు లోడ్ చేసిన ట్రైలర్‌ను రోడ్డుపై ఎలాంటి సిగ్నల్స్ లేకుండా, నలుపు ప్లాస్టిక్ కవర్‌తో కప్పి నిర్లక్ష్యంగా పార్క్ చేసి ఉంచాడు. అదే సమయంలో వెంకటేష్ రాయల్ ఎన్‌ఫీల్డ్‌పై తన స్వగ్రామం పరదరామికి వెళ్తూ నిర్లక్ష్యంగా పార్క్ చేసిన ట్రాక్టర్ వెనుక భాగాన్ని ఢీకొని తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. హెల్మెట్ ధరించి ఉన్నప్పటికీ, ఢీకొన్న ప్రభావంతో ముఖంపై తీవ్రమైన రక్తస్రావ గాయాలు అయ్యాయి. ఘటన గురించి సహోద్యోగి ద్వారా సమాచారం అందడంతో, కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE PRINCIPLE CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.S.No: 341/2025
Between
K.Nalini ...Plaintiff.
And
M.Ravi Kiran ...Defendant.
SUIT SUMMONS TO THE DEFENDANT
To
M.Ravi Kiran S/o late M.Balakrishna, Hindu, Employee, Aged about 50 years, Resident of D.No: 22-949/1, Muruganipalle, Kongareddipalle area, Chittoor town & district. Working in Commercial Tax office, Kattamanchi,Chittoor town & district
Sir,
Please take notice that the above suit was filed by the plaintiff against you for recovery of the suit amount and the said matter is posted to **22-12-2025** for your appearance in the said court. Please be present on **22-12-2025** at **10-30 a.m** before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.
Sd/- **V.LOKANADHA NAIDU**
Advocate for Plaintiff
Place: Chittoor, Date:10-12-2025.